సాధ్యమైనంత ఎక్కువగా వడ్లు కొనాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. అయితే, రైతుల నుంచి సాధ్యమైనంత ఎక్కువగా వరి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని హైకోర్టు సలహా ఇచ్చింది. వరి కొనుగోలు అంశంపై దాఖలైన పిల్‌లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర సర్కార్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీష్‌చంద్రశర్మ, జస్టిస్ తుకారాంజీల డివిజన్ బెంచ్ సోమవారం ఆదేశించింది. రైతుల దగ్గర పండించిన వరి పంట నిల్వలు పేరుకుపోయాయనీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని లా స్టూడెంట్ శ్రీకర్ వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని హైకోర్టు మరోసారి విచారణ జరిపింది. పిటిషనర్ న్యాయవాది వాదిస్తూ, వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో అయినకాడికి కానికాడికి అమ్ముకోవాల్సిన దుస్థితి రైతులకు ఏర్పడిందన్నారు. ఎంఎస్‌పి రూ.1,960 ఉంటే రూ.వెయ్యికే రైతులు అమ్ముకునే దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే వర్షాలు పడినా, ముంచుకురిసినా వరి ధాన్యం దెబ్బతింటుందన్నారు. తక్షణమే ప్రభుత్వం వరి ధాన్యం కొనేలా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడుకుండా చేయాలని సూచించారు. ఇప్పటికే ఇద్దరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. రాష్ట్రంలో లక్ష మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరిస్తామని కేంద్ర ప్రభుత్వం వద్ద ఒప్పుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. ఫలితంగా వరి ధాన్యం కొనుగోళ్లు జరగక రైతులు నానా కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఆగస్టు 17న కేంద్ర ప్రభుత్వ కార్యదర్శితో జరిగిన సమావేశంలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని 2021 నుంచి 2022 జనవరి మధ్యకాలంలో కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిందని వివరించారు. అయితే ఖరీఫ్‌లో పండిన వరి ధాన్యాన్నే కొనుగోలు చేయడం లేదని వాదించారు. రాత్రింబవళ్లు చమటోడ్చి పండించిన పంటలను కొనుగోలు చేసే నాథుడు లేకపోవడంతో రైతులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉండటంతో ఇప్పటికే పలు చోట్ల రైతుల పంటలు వర్షంపాలు అయ్యాయన్నారు.

ధాన్యం సేకరణ కేంద్రాల్లో నిల్వ చేసిన వరి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సేకరిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు చర్యలు చేపట్టడం లేదన్నారు. ఇదే పరిస్థితులు కొనసాగితే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ వాదిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేపట్టిందన్నారు. ఆరు వేలకుపైగా ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసిందని వివరించారు. ఇప్పటికే నాలుగున్నర లక్షల మంది రైతుల నుంచి 28.5 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ చేయడమే కాకుండా మూడు వేల కోట్ల రూపాయల వరకూ చెల్లింపులు చేసిందని అన్నారు. మరో నెల రోజుల వరకూ కొనుగోళ్లు జరుగుతాయన్నారు. గుండెపోటు వల్ల ఇద్దరు రైతులు మరణిస్తే ధాన్యం సేకరణ చేయక చనిపోయారని చెప్పడం సరికాదన్నారు. వాదనల తర్వాత హైకోర్టు.. విచారణను ఫిబ్రవరికి వాయిదా వేసింది. ఏ నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలో చెప్పాలని పిటిషనర్‌ను కోరింది. రైతుల చట్టాల ఉద్యమంలో 700 మంది మరణిస్తే రూ.3 లక్షలు చొప్పున చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం హర్షణీయమని వ్యాఖ్యానించింది.

మంత్రి ఎర్రబెల్లికి కృతజ్ఞతలు : అర్చక ఉద్యోగ జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర దేవాదాయ శాఖలో పనిచేస్తూ, గ్రాంట్ ఇన్ ఎయిడ్ అర్చక ఉద్యోగులకు నూతన పీఆర్‌సీ ని వర్తింప చేస్తూ ప్రభుత్వం జీవో నెం 114 విడుదల చేసింది. ఇందుకోసం కృషి చేసిన పంచాయతి రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు , దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడికి అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్.శర్మ సోమవారం కతజ్ఞతలు తెలియజేశారు. దేవాదాయశాఖలో కటాఆఫ్ తేదీని తొలగించి మిగిలిన 1,252 తాత్కాలిక అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలనీ, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో దేవాలయాలు పూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయని తెలిపారు.

మన బంధం బలపడుతోంది!

(మొదటిపేజీ తరువాయి)

మీకే చెందుతుందని పుతిన్‌తో మోడీ అన్నారు. ఆర్థికరంగంలో సుదీర్ఘకాలంగా ఉన్న ఇరుదేశాలు సహకారాన్ని గుర్తుచేస్తూ.. భాగస్వామ్య లక్ష్యాలను సాధించడంలో భాగంగా వ్యాపారవేత్తలను కూడా ప్రోత్సహించుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయాల్లో వేగంగా మార్పులు వస్తున్నా.. ఇరు దేశాల మధ్య బంధం సుస్థిరంగా ఉందని మోడీ పేర్కొన్నారు. పుతిన్ మాట్లాడుతూ.. భారత్ తమకు నమ్మకమైన దేశమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా పంజా విసరడంతో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 17 శాతం తగ్గిందని తెలిపారు. అయినప్పటికీ ఈ ఏడాది తొలి 9 మాసాల్లోనే అది 30 శాతం పెరిగిందని చెప్పారు. రెండు దేశాలు ఇంధనం, అంతరిక్ష రంగంలో కలిసి పనిచేస్తున్నాయన్నారు. వీటితో పాటు మిలిటరీ, సాంకేతిక రంగాల్లోనూ పూర్తి సహకారంతో కలిసి ముందుకెళ్తున్నాయన్నారు. ముఖ్యంగా ఉగ్రవాదులకు నిధులు, డ్రగ్స్ సరఫరా వంటి అన్ని అంశాలపై ఇరు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నాయని పుతిన్ గుర్తుచేశారు. అందుకే అఫ్ఘానిస్థాన్‌లో నెలకొన్న పరిస్థితులపైనా సర్వసాధారణంగానే రెండు దేశాలు ఆందోళన చెందుతున్నట్టు పుతిన్ పేర్కొన్నారు. భారత్, రష్యా భూభాగాల్లో సంయుక్త సైనిక విన్యాసాలను సైతం పుతిన్ గుర్తు చేశారు.

పలు ఒప్పందాలపై సంతకాలు

భారత్-రష్యాల 21వ శిఖరాగ్ర సమావేశంలో భాగంగా రెండు దేశాల మధ్య రక్షణ రంగంలో పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రష్యా రక్షణ మంత్రి జనరల్ సెర్గీ షోయిగులు ఆ ఒప్పందాలపై సంతకాలు చేశారు. 7.63ఇ39ఎంఎం క్యాలిబర్ కలిగిన ఏకే-203 అజాల్ట్ రైఫిళ్ల తయారీ అంశంలోనూ రెండు దేశాల మధ్య ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల రక్షణ మంత్రులు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. మొత్తం ఆరు లక్షల ఏకే-203 రైఫిళ్లను తయారీ చేయనున్నారు. 2021 నుంచి 2031 మధ్య కాలంలో ఆ ఆయుధాలను సమీకరించనున్నారు. కలష్నికోవ్ ఆయుధాల తయారీ గురించి 2019, ఫిబ్రవరిలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఏకే-203 రైఫిళ్లను తయారీ చేయనున్నారు. సుమారు రూ.5000 కోట్లతో భారత సాయుధ దళాల కోసం రైఫిల్స్‌ను తయారు చేయనున్నారు.

సారీ! ఉగ్రవాదులనుకుని కాల్చేశారు

(మొదటిపేజీ తరువాయి)

'సిట్' దర్యాప్తునకు ఆదేశించామనీ, 30 రోజుల్లోగా దర్యాప్తును 'సిట్' పూర్తి చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. "ఓటింగ్ ప్రాంతంలో తీవ్రవాదుల కదలికలపై సైన్యానికి సమాచారం అందింది. ఆ సమాచారం ఆధారంగా 21 మంది కమండోలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. అక్కడికి ఒక వాహనం రావడంతో, దానిని ఆపాలంటూ కమాండోలు సంకేతాలు ఇచ్చినప్పటికీ వాహనం ముందుకు వెళ్లింది. తీవ్రవాదాలను ఆ వాహనంలో తీసుకువెళ్తున్నారనే అనుమానంతో సైన్యం కాల్పులు జరిపింది. అయితే, ఆ తర్వాతే తీవ్రవాదులనుకుని పొరపాటుగా పౌరులపై కాల్పులు జరిపినట్టు నిర్ధారణ అయింది" అని పేర్కొన్నారు. "వాహనంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిని సమీపంలోని ఆర్మీ హెల్త్ కేర్ సెంటర్‌కు తరలించారు. పౌరులు చనిపోయారనే సమాచారం తెలియగానే స్థానికులు ఆర్మీ యూనిట్‌ను చుట్టుముట్టి వారిపై దాడికి దిగారు. రెండు వాహనాలకు నిప్పుపెట్టారు. ఈ దాడిలో ఒక భద్రతా జవాను మృతి చెందగా,పలువురు జవాన్లు గాయపడ్డారు. ఆత్మరక్షణ కోసం,మూకను చెదరగొట్టేందుకు సైన్యం కాల్పులకు దిగడంతో మరో ఏడుగురు పౌరులు మృతిచెందారు. మరికొందరు గాయపడ్డారు. పరిస్థితిని స్థానిక యంత్రాంగం, పోలీసులు అదుపులోకి తెస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నా అదుపులోనే ఉంది. సిట్ ఏర్పాటు చేశాం. నెలరోజుల లోపు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలిచ్చాం" అని అమిత్ షా తెలిపారు. "కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెంటనే ఈశాన్య అదనపు కార్యదర్శిని కొహిమాకు పంపాం. అక్కడ అతను ఈ రోజు చీఫ్ సెక్రటరీ, ఇతర సీనియర్ అధికారులు, పారామిలటరీ బలగాల సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పరిస్థితిని కూలంకషంగా సమీక్షించారు. ఈ ఘటన వెనుక గల కారణాలపై ఆర్మీ ఉన్నత స్థాయిలో విచారణ చేపట్టింది" అని తెలిపారు.

నేటినుంచి అప్షన్లు స్వీకరించాలి

- త్వరలో సీఎంను కలుస్తాం : టీఎన్జీవో అధ్యక్షుడు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మంగళవారం నుంచి ఈనెలాఖరు వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్లు స్వీకరించాలని టీఎన్జీవో కేంద్రసంఘం అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ కోరారు. ఈ మేరకు ఉద్యోగుల విభజన రాష్ట్రస్థాయి కమిటీ చైర్మెన్ వికాస్‌రాజ్‌ను సోమవారం ఆయన కలిసి ఉద్యోగుల విభజనకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లా స్థాయి ఉద్యోగుల విభజన ప్రక్రియ ప్రారంభమయ్యాక జోనల్, మల్టీ జోనల్ పోస్టుల విధివిధానాలు వస్తాయన్నారు. సీఎం కేసీఆర్‌ను కలిసి ఉద్యోగుల సమస్యలన్నీ వివరిస్తామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని కోరతామన్నారు. ఉద్యోగుల విభజన ప్రక్రియ తర్వాత ఖాళీల భర్తీ జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 70 వేల వరకు ఖాళీలున్నట్టు ప్రభుత్వం గుర్తించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సోమవారం టీఎన్జీవో కేంద్రసంఘం కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఆ సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, నాయకులు జగదీష్, కిషన్, శ్రావణ్, శ్రీరామ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మూ సీపీఐ(ఎం) నాయకుడు శ్యాం ప్రసాద్ కేసర్ ఇకలేరు

- కార్మికుల కోసం గట్టిగా నిలబడ్డారు : తరిగామి
- ఆయన లేని లోటు పూడ్చలేనిది..

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు, జమ్మూ ప్రాంతీయ కార్యదర్శి శ్యాం ప్రసాద్ కేసర్ స్థానిక నారాయణన్ హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం మృతిచెందారు. ఆయన మృతికి సీపీఐ(ఎం) నాయకుడు యూసఫ్ తరిగామి సంతాపం తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధత కలిగిన నాయకుడ్ని కోల్పోవడంపై ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

శ్యాం ప్రసాద్ కేసర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్రంలో కార్మికుల హక్కుల కోసం శ్యాం ప్రసాద్ కేసర్ గట్టిగా నిలబడ్డారని, జమ్మూ ప్రాంతంలో శాంతిసామరస్యాలు నెలకొల్పడంలో ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు. విభజన రాజకీయాలకు ఏనాడూ తలొగ్గలేదని తరిగామి అన్నారు. ఎంతో విలువైన కార్యకర్తను పార్టీ కోల్పోయిందన్నారు. శ్యాం ప్రసాద్ కేసర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రూ1.67 లక్షల కోట్ల ఎక్సైజ్ డ్యూటీ వసూలు

- లీటర్ పెట్రోల్‌పై సుంకం రూ. 27.9..2013-14లో కేవలం రూ.9.2

న్యూఢిల్లీ : దేశంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ఎక్సైజ్ డ్యూటీ రూపంలో లీటర్‌కు రూ.27.9 వసూలు చేస్తున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2013- 14లో లీటర్ పెట్రోల్‌కు రూ.9.2 ఎక్సైజ్ డ్యూటీ ఉంటే, ఇప్పుడు లీటర్‌కు రూ.27.9 వసూలు చేస్తున్నట్టు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అలాగే 2013-14లో లీటర్ డీజిల్‌కు రూ.3.46 ఎక్సైజ్ డ్యూటీ ఉంటే, ఇప్పుడు రూ.21.80 ఉందని తెలిపారు. 2014-15 నుంచి 2020-21 వరకు 1.67 లక్షల కోట్లు ఎక్సైజ్ డ్యూటీ వసూలు చేసినట్టు కేంద్ర మంత్రి తెలిపారు.

దద్దరిల్లిన పార్లమెంట్

(మొదటిపేజీ తరువాయి)

'ఇది తీవ్రమైన, దురదృష్టకరమైన అంశం. దీనిపై ప్రభుత్వం ప్రకటన చేస్తుంది' అని తెలిపారు. అధికార పార్టీనేత పియూష్ గోయల్ 'ఇది తీవ్రమైన అంశం. కేంద్ర మంత్రి దీనిపై వివరణాత్మక ప్రకటన చేస్తారు' అన్నారు. అనంతరం చైర్మెన్ ఎం వెంకయ్యనాయుడు జీరో అవర్ నిర్వహించేందుకు ప్రయత్నించారు. వెంటనే ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై జీరో అవర్‌కు కొంత మంది సహకరించకపోవడంతో సభను వాయిదా వేస్తున్నానని చైర్మెన్ ప్రకటించారు. దీంతో ప్రారంభమైన తొమ్మిది నిమిషాలకే రాజ్యసభ కార్యకలాపాలు దాదాపు 50 నిమిషాల పాటు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదాపడ్డాయి. అనంతరం ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. వెల్‌లోకి దూసుకెళ్లి ప్లకార్డులు చేబూని 'సభ్యులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి' అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతున్న సందర్భంలో డిప్యూటీ చైర్మెన్ హరివంశ నారాయణ్ సింగ్ జోక్యం చేసుకొని 'ఇది ప్రశ్నోత్తరాలు. నేను అనుమతించను' అని పేర్కొంటూ సభను వాయిదా వేశారు. దీంతో సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో మల్లికార్జునఖర్గే మాట్లాడుతూ 12 మంది ఎంపీల సస్పెన్షన్ అంశాన్ని లేవనెత్తారు. సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లడంతో సభను మూడు నిమిషాలకే మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో దేశంలో ధరల పెరుగుదలపై స్వల్పకాలిక చర్చకు ప్యానల్ స్పీకర్ సస్మిత్ పాత్ర ప్రారంభించారు. చర్చ ప్రారంభించాలని ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ 12 మంది ఎంపీలను సస్పెండ్ చేశారనీ, వారు బయట కూర్చొని ఉన్నారని తెలిపారు. వారు కూడా ఈ చర్చలో పాల్గొనాలని అన్నారు. దీనికి స్పందించిన ప్యానల్ స్పీకర్ "అంశం స్వల్పకాలిక చర్చ" అని అన్నారు. దీనిపై ఖర్గే "ఒక్క నిమిషం సార్. 12 మంది ఎంపీలు ఐదు రోజులుగా బయట కూర్చొని ఉన్నారు. వారు లేకుండా సభలో చర్చ ప్రజాస్వామ్యంలో సిగ్గుమాలిన చర్య" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ప్యానల్ స్పీకర్ జోక్యం చేసుకొని "ఇది ధరల పెరుగుదలపై చర్చ" అనటంతో, వెంటనే ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి, ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. పెట్రో ఉత్పత్తుల ధరలతో పాటు దేశంలో ధరల పెరుగుదలపై ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, ఆనంద్ శర్మ, మనోజ్ కుమార్ ఝా, ఫౌజియా ఖాన్ నోటీసులు ఇచ్చారనీ, చర్చను ప్రారంభించాలని ప్యానల్ చైర్మెన్ కోరారు. దీనిపై ఫౌజియా ఖాన్ మాట్లాడుతూ.. 'సభ్యులపై సస్పెన్షన్ ఎత్తివేస్తే...చర్చలో పాల్గొంటా. ధరలు పెరుగుదలపై చర్చలో అందరూ మాట్లాడాలి. అందుకే వారిపై సస్పెండ్ ఎత్తివేయాలి. లేకపోతే తమ అందరినీ సస్పెండ్ చేయండి" అన్నారు. మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ "సార్ సభ ఆర్డర్‌లో లేదు. ధరలు పెరుగుదలపై మాట్లాడేందుకు సిద్ధంగానే ఉన్నాను. మీరు సభను ఆర్డర్‌లో పెట్టండి. మీరు సభ్యులపై సస్పెన్షన్ ఎత్తివేస్తే సభ ఆర్డర్‌లోకి వస్తుంది. అప్పుడు అన్ని చర్చలు సవ్యంగా జరుగుతాయి' అని తెలిపారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ.. కావాలనే సభను ఆర్డర్‌లో పెట్టాలని కోరుతున్నారన్నారు. దీంతో సభలో సభ్యుల నినాదాలతో గందరగోళం నెలకొనడంతో సభ సాయంత్రం నాలుగు గంటలకు వాయిదా పడింది. అనంతరం ప్రారంభమైన సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా నాగాలాండ్ పరిస్థితులపై ప్రకటన చేశారు. అమిత్ షా మాట్లాడినంత సేపు ప్రతిపక్ష సభ్యులు వెల్‌లో ఆందోళన కొనసాగించారు. ప్రకటన అనంతరం ఆరు నిమిషాలకే సభ మంగళవారానికి వాయిదా పడింది.

లోక్‌సభలోనూ..

లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్షాలు నాగాలాండ్ పౌరుల కాల్చివేత అంశాన్ని లేవనెత్తాయి. కాంగ్రెస్ పక్షనేత అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ నాగాలాండ్ ఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. 17 మంది మరణించారనీ, దీనిపై సభలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. నాగాలాండ్‌లో శాంతి నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీఎంసీ పక్షనేత సుధీప్ బందోపాధ్యాయ మాట్లాడుతూ నాగాలాండ్ ఘటన దేశాన్ని వణికించిందనీ, దీనిపై కేంద్ర హోం మంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ ఇది చాలా సున్నితమైన అంశమనీ, కేంద్ర హోం మంత్రి దీనిపై వివరణాత్మక ప్రకటన చేస్తారని అన్నారు. టీఆర్ఎస్ ఎంపీ వెల్‌లోకి దూసుకెళ్లి ప్లకార్డు చేబూని ఆందోళన చేపట్టారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ సభ్యుల ప్రశ్నలకు సభలోనే సమాధానం చెప్పండని కేంద్ర మంత్రులకు సూచించారు. నాగాలాండ్ ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేశారు. అనంతరం ప్రతిపక్షాలు లేవనెత్తేందుకు ప్రయత్నించగా లోక్‌సభ స్పీకర్ అందుకు అంగీకరించలేదు. దీంతో కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, బీఎస్పీ, ఎన్‌సీపీ, సీపీఐ(ఎం), సీపీఐ సహా ప్రతిపక్ష పార్టీలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశాయి.

VIVO BIO TECH LIMITED
Regd. Off: 8-2-672/5&6, 3rd Floor, Ilyas Mohammed Khan Estate Road No.1, Banjara Hills Hyderabad, Telangana State, India. Ph.No. 040-23313288
Email ID: investors@vivobio.com; website: www.vivobio.com
CIN: L65993TG1987PLC007163

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108, సెక్షన్ 110 మరియు ఇతర వర్తింపదగిన సెక్షన్స్ ("ద యాక్ట్") దీనితో పాటు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014తో చదవదగిన రూల్స్ 20 మరియు 22, దీనితో పాటు చదవదగిన జనరల్ సర్క్యులర్ నెం.14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది.13 ఏప్రిల్, 2020 మరియు జనరల్ సర్క్యులర్ నెం.22/2020, తేది:జూన్15, 2020, జనరల్ సర్క్యులర్ నెం.33/2020, తేది:28, సెప్టెంబర్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.39/2020, తేది:31, డిసెంబర్, 2020 మరియు జనరల్ సర్క్యులర్ నెం.10/2021, తేది:23, జూన్,2021 కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన సర్క్యులర్స్ ("ఎంసిఏ సర్క్యులర్స్") దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు సెక్రటేరియల్ స్టాండర్డ్స్ ఆన్ జనరల్ మీటింగ్స్ (ఎస్ఎస్-2) ఎనాక్ట్‌మెంట్ యొక్క స్టాచ్యూటరీలుమరియు దీనితో పాటు వర్తింపదగిన చట్టాలు మరియు నిబంధనలు, కంపెనీ యొక్క సభ్యుల ద్వారా ప్రతిపాదించిన తీర్మానాలను సభ్యులంతా ఇ-ఓటింగ్ విధానం ద్వారా ("ఇ-ఓటింగ్") ద్వారా కంపెనీ యొక్క సభ్యుల అంగీకారం కోసం నిర్వహించబడును. 1) కంపెనీ యొక్క డైరెక్టర్‌గా డా.శంకరనారాయణన్ అలన్‌గుడి (డిఐఎన్: 02703392) గారిని పూర్తి స్థాయి డైరెక్టర్‌గా 5ఏండ్ల కాలపరిమితి కోసం అనగా 6, జనవరి, 2022 నుంచి 5, జనవరి, 2027 వరకు 2) శ్రీ కె. శ్రీకాన్త్ (డిఐఎన్ : 03137506) గారిని పూర్తి స్థాయి డైరెక్టర్‌గా 5ఏండ్ల కాలపరిమితి కోసం అనగా 3, నవంబర్, 2021 నుంచి 2, నవంబర్, 2026 వరకు 3) రిజిస్టర్డ్ కార్యాలయాన్ని 8-2-672/5 &6 , 3వ అంతస్తు, ఇల్యాస్ మొహమ్మద్ ఖాన్ ఎస్టేట్ రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ చిరునామా నుంచి నార్సింగి నెం.349/ఎ, ప్రిన్సావూర్ గ్రామం, గండిపేట్- 502311, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా చిరునామాకు 6, జనవరి,2022 నుంచి మార్పుకు సంబంధించి 4) శ్రీ విశ్వనాథ్ కొంపెల్ల గారి యొక్క 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గౌరవ సలహాదారు యొక్క రెమ్యూనరేషన్‌ను రివైజ్ చేయడంతో పాటుగా ఆమోదించడం 5) కంపెనీ యొక్క స్థలం విక్రయాన్ని మెసర్స్ వివోయిస్ డిస్కవరీ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ (పూర్తి స్థాయిగా సంపాదించిన సబ్సిడీ) లేదా అలాంటి కంపెనీ యొక్క పోస్టల్ బ్యాలెట్ నోటీసు ద్వారా తేది 2, డిసెంబర్, 2021తేదీన ప్రకటించడం జరిగింది.

6, డిసెంబర్, 2021, సోమవారం, కంపెనీ తమ యొక్క సభ్యులకు ఇ-ఓటింగ్ నిమిత్తం పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా లాగిన్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌లను డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద అందుబాటులో ఉన్న ఇ-మెయిల్స్‌కు పంపించడం జరిగింది.

పోస్టల్ బ్యాలెట్ విధానం పర్యవేక్షణ మరియు స్క్రుటినీ కోసం కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లంతా శ్రీ జి. వివయ్ బాబు (ఎసిఎస్: 20592 మరియు సిపి: 20707), ప్రాక్టీసింగ్ సెక్రటరీ గారిని నియమించారు. సభ్యులంతా ఇ-ఓటింగ్ విధానం ద్వారా తమ యొక్క అభిప్రాయాన్ని ఓటు ద్వారా వ్యక్తపర్చవచ్చును. ఇ-ఓటింగ్ విధానం నిర్వహణ కోసం కంపెనీ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారిని (సిడిఎస్ఎల్) నియమించింది. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ చేపట్టనున్నారు. ఇ-ఓటింగ్ విధానానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొనడం జరిగింది.

సభ్యుల యొక్క ఇ-ఓటింగ్ బుధవారం, 8 డిసెంబర్, 2021 ఉదయం 9 గంటలకు (ఐఎస్‌టి) ప్రారంభమై గురువారం, 6, జనవరి, 2021 సాయంత్రం 5 గంటలకు (ఐఎస్‌టి) ముగిస్తుంది. ఆ తరువాత ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్ ద్వారా ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది.

పైన పేర్కొన్న సర్క్యులర్స్ ప్రకారం, పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క భౌతిక కాపీలు మరియు పోస్టల్ బ్యాలెట్ ఫారమ్స్ మరియు ప్రీపెయిడ్ బిజినెస్ ఎన్వెలప్‌లను సభ్యులకు పంపడం జరగదు. ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే సభ్యుల యొక్క ఓటింగ్ విధానం తెలుస్తుంది. కటాఫ్ తేదీ 3, డిసెంబర్, 2021 శుక్రవారం నాటికి సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు రికార్డ్ చేయబడతాయి. కటాఫ్ తేదీ నాటికి సభ్యులైన వ్యక్తులు ఈ నోటీసును సమాచారంగా మాత్రమే భావించ